దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీ హరి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాత్ ఫైండర్ ఉన్నత పాఠశాల విజయ కేతనం

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 123 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 01 మే 2025

# జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ - వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,30(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించి ఒదని, ఆయా రాష్ట్రల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. వివరాలు 2లో

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి



## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత వివరాలు 2లో

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సానుభూతి
- 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
- ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,30(పీసీడబ్ల్యూ న్యూస్):** సింహా చలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయ పడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆల య ప్రాంగణంలో గోడ కూలి.. వివరాలు 2లో

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

- టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం వివరాలు 2లో

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

- మల్లీ మమ్మెలనే విలన్ అంటావా
- ఏం చేస్తున్ఆమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్



**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):** భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయ లేదన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన బసవే శ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడు దల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై వివరాలు 2లో

## బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

- రేవంత్ రెడ్డిపై మండిపడ్డ హరీశ్‌రావు



**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సమ సమాజ స్థాపన కోసం, జాతి, కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆ మహనీయుడి స్ఫూర్తిని ప్రజలకు చాటాలని, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని నాడు కేసీఆర్ నిర్ణయించారు. నేడు రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అడ్డగోలుగా రాజకీయాలు మాట్లాడిండు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.పదో తరగతి వివరాలు 2లో

## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.

వివరాలు 2లో



## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి





## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్త ర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఉత్తర్వులను సవా ల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

**- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ**

**హైదరాబాద్,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# జనాభా లెక్కలతోనే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడిం చారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కుల గణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్ప టికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్‌ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్‌ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నడు. పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి చివరకు రెండున్నరకు విడుదల చేసిండు. ఫలితాల కోసం ఎదురు చూసే పిల్లల జీవితాలతో వారం రోజులుగా తేదీలు మార్చి, టైమింగ్స్ మార్చి ఆడుకున్నరు. విద్యార్థులను ముందు పెట్టుకొని నీచంగ మాట్లాడి ముఖ్య మంత్రి స్థాయిని, హోదాను దిగజార్చిండు. అచ్చోసిన ఆంబోతు అంటడు, సమాధి అంటడు కనీసం సోయి లేకుండా మాట్లాడిండు. ఇదేనా విద్యార్థులకు నువ్వు చెప్పేది రేవంత్ రెడ్డి, నువ్వా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేది. రవీంద్రభారతిలో రాజకీయాలు మాట్లాడి దాని గౌరవాన్ని తగ్గించావు అని సీఎంపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు.విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడు.. రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక ఈరోజు బయట కక్కిండు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కల్పించిండు కేసీఆర్. కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్. అది ఇచ్చినోళ్ల గొప్పతనమా, సాధించినోళ్ల గొప్పతనమా? అని హరీశ్‌రావు సీఎంను ప్రశ్నించారు.

# డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళ న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సరికాదు..ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):**ఆర్టీసీ సమ్మె నోటీసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు- న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం ఆగ్ర హించా రు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచు కోలే దా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పు లు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి మీరు తెలంగాణ ఇస్తే. ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు



**హైదరాబాద్, 30(పీసీడబ్ల్యూ న్యూస్):** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

● సంఘీభావం తెలిపిన పెన్షనర్ల సంఘం అసోసియేషన్ నేతలు





**హనుమకొండ, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకుల పై ముష్కరులు దాడిని నిరసిస్తూ.. మృతులకు సంతాప సూచకంగా.., మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. పహాల్గాం మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హనుమకొండ వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో 200 మంది పెన్షనర్లతో అసోసియేషన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడి ఘటన దుర్మార్గమైన చర్య అని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. అదే విధంగా పెన్షనర్ల సంఘం జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ నరసింహారెడ్డి అమానుషమైన ఈ చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య, ప్రధానకార్యదర్శి యన్ సదానందంలు పహాల్గాం నరమేధం అత్యంత దారుణమని అన్నారు. రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు జి వీరాస్వామి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ గారలు దోషులను కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలని కోరారు. పాకిస్తాన్ ఉగ్రవాదం నశించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలనీ, బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని నినదిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ కి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరపున కుందూరు గోపాల్ రెడ్డి సంఘీభావం తెలుపుతూ పాల్గొనడం జరిగింది.

# కాజిపేట్‌లో ఉచిత కరాటే శిక్షణ శిబిరం



**హనుమకొండ, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** వేసవికాల సెలవుల నేపథ్యాన్ని పురస్కరించుకొని, విద్యార్థిని విద్యార్థులకు స్పార్ట్స్ కాయ్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఇండియా వారు మే 01వ తారీఖు నుండి మే 25వ తారీకు వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కరాటే అకాడమీ ఫౌండర్ నాయిని సదానందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరాటే శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి మరియు ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడు తుందని తెలియజేస్తూ, ఈ కరాటే శిక్షణ శిబిరాన్ని కాజీపేట లోని రైల్వే మజ్దూర్ యూనియన్ మీటింగ్ హాల్లో ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరానికి కోచ్ గా సి. హెచ్. దీపక్ సాయి బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ వ్యవహరిస్తారని, ఈ సదవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ పేర్లను ఏప్రిల్ 30వ తారీఖు సాయంత్రం 6:00 గంటల లోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరినారు. పూర్తి వివరములకు ఈ క్రింది నంబర్లకు 8106460678, 9849639227 కాల్ చేయండి. మా ప్రత్యేకత:1) స్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. 2) అందరికీ ఓరియంటల్ వెపన్స్ శిక్షణ ఇవ్వబడును. 3) ఇంటి వద్ద కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడునని సదానందం తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాత్ ఫైండర్ ఉన్నత పాఠశాల విజయ కేతనం

● పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యా యులు ఎం డి . సుభాన్నుద్దీన్

వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, అధ్యాపక బృందంచే విద్యార్థులకు ఘన సన్మానం







**హనుమకొండ, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాత్ ఫైండర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ్ కేతనం ఎగరవేసి సత్తా చాటారు. అయినవోలు స్థానిక పాత్ ఫైండర్ పాఠశాల విద్యార్థులు 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి పబ్లిక్ పరీక్షలలో ఆర్ జ్యోతి 572 ఈ అక్షిత 567 జి సంజయ్ 563 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. 13 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు ఈ సంవత్సరము మా పాఠశాల నుండి మొత్తం 31 మంది విద్యార్థులు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా ఉంది. ఈ పరీక్షల్లో పాఠశాల మొత్తం ఉత్తీర్ణత శాతం 100% సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు. ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయుల నిరంతర శ్రమ విద్యార్థుల కృషి మరియు తల్లితండ్రుల సహకారం ప్రధాన కారణాలుగా నిలిచాయి. పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యా యులు ఎం డి . సుభాన్నుద్దీన్ వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాలు. విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియచేస్తూ.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఆదరోహించి, దేశానికి, తల్లిదండ్రులకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.











## మే 7 నుంచి ప్రారంభం కానున్న విశ్వసుందరి

# పోటీలను తక్షణం రద్దు చేయాలి

● సైంటిఫిక్ స్టడీ ఫోరం (SSF) డిమాండ్






**వరంగల్,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం నాడు కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేశంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా వున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయనీ సైంటిఫిక్ స్టడీ ఫోరం(ఎస్.ఎస్.ఎఫ్), కాకతీయ యూనివర్సిటీ కో- ఆర్డినేటర్ అమర్ నాథ్ అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్‌లో మౌలిక సదుపాయాల లేమి కారణంగా వేలాది పాఠశాలలు మూతపడ్డాయి. ఇప్పటికే నడుస్తున్న పాఠశాలల్లో విద్యార్థినులకు తాగు నీరు, వాష్ రూమ్స్ వంటి కనీస వసతులే లేవు. మరోవైపు నిరుద్యోగం యువతను తీవ్రంగా వేధిస్తోందన్నారు. ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో మే 7 నుంచి హైదరాబాద్ లో నిర్వహించబోయే ప్రపంచ సుందరి పోటీలు ప్రభుత్వాల విద్యార్థులు మరియు యువత పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమనీ రుజువవుతోంది. ఈ పోటీలను సైంటిఫిక్ స్టడీ ఫోరం (SSF) కాకతీయ యూనివర్సిటీ యూనిట్ వ్యతిరేకిస్తుందని తెలిపారు. 1994లో ఐశ్వర్య రాయ్ మిస్ వరల్డ్‌గా ఎంపికైన సందర్భంలో, అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత్‌లో గ్లోబలైజేషన్, ఫ్యాషన్, గ్లామర్ నెట్‌వర్కులు వేగంగా ప్రవేశించాయి. ఆ ప్రభావంతో దేశంలో ఫ్యాషన్ ఇండస్ట్రీ, పాశ్చాత్య జీవనశైలికి ప్రాధాన్యం పెరిగింది. విలువల ఆధారిత యువతను ముఖ్యంగా మహిళలను వ్యాపార ఉత్పత్తులుగా మార్చే సంస్కృతికి అదే నాంది అయ్యింది. ఇప్పుడు కూడా ప్రస్తుత పాలకులు తిరిగి అదే పద్ధతి కొనసాగిస్తున్నారు. మహిళలను వ్యాపార వస్తువుగా చూపే ఇటువంటి విశ్వసుందరి పోటీలను అన్ని వర్గాల ప్రజలు సైతం వ్యతిరేకించాలని మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచే ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకూడదని సైంటిఫిక్ స్టడీ ఫోరం SSF)డిమాండ్ చేస్తుంది. విశ్వసుందరి పోటీలు- 2025 ద్వారా దేశ యువతను, సమాజాన్ని ఎటు వైపు మళ్ళించే ప్రయత్నం జరుగుతోందనీ ఆలోచించాల్సిన అవసరం ఉంది .ప్రభుత్వం మహిళల శరీరాన్ని వస్తువుగా మార్చే పోటీలను ప్రోత్సహిస్తున్నారు. ఇది సాంస్కృతికంగా, నైతికంగా ఖండించదగిన విషయం. ప్రభుత్వాలు తక్షణమే ఈ పోటీలను రద్దు చేయాలి. విద్య, ఉద్యోగం, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి. యువత భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉదయ్, గణపతి, భార్గవ్, మనోహర్, గణేష్, జునైద్, పున్నం , సాయి కుమార్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# పీసీసీ సభ్యులు పెండెం రామానంద్





**నర్సంపేట, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన విగ్నేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిధి గా వచ్చి ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ రైతులకు ఎటువంటి ఇంబ్బందులు లేకుండా వరి ధాన్యం చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అజ్మీర మేఘ్య నాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, విగ్నేశ్వర రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి, విఘ్నేశ్వర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేమిడి శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ రాజా మల్లారెడ్డి, మేడబోయిన కుమార్, విగ్నేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి జిల్లా మహేదాపూర్, ఏప్రిల్ 30 (పిసిడబ్ల్యూ డబ్ల్యూ న్యూస్):** ఈ సాయంత్రం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు మహదేవ్ పూర్ నుండి కాటారం వెళుతుండగా మార్గమధ్యలో బొమ్మాపూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళ్తున్న మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు గాయలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి, విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయించాలని స్థానిక పోలీసులకు సూచించారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన శ్రీధర్ బాబు



# దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గా మాత విగ్రహా ప్రతిష్టాపన మహిత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా మాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, మల్కాపూర్ గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత



**సీరోల్, ఏప్రిల్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు గత మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు వ్రాయగా బుధవారం పదవ తరగతి ఫలితాల వెల్లడించడంలో గడ్డం పూజిత ప్రథమ స్థానం లో 557, ద్వితీయ స్థానం వి మహేశ్వరి 546, పెద్దోజు లక్ష్మీ ప్రసన్న 521 మార్కులు సాధించడంతో ప్రధానోపాధ్యాయులు జి శంకర్ నాయక్, ఉపాధ్యాయులు రవీందర్ వారిని అభినందించారు.

# అశోక్ నగర్ విద్యార్థి స్టేట్ ర్యాంక్

**ఖానాపూర్, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలో అశోక్ నగర్ గ్రామానికి చెందిన ముదంగుల ఆశ్రీత్ రాజు 30 తారీకు వెలువడిన ఎస్ఎస్‌సి పరీక్షలో 600/ గాను 572 మార్కులు సాధించారు. తన చదువుతున్న పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారని రోజుకు 8 గంటలు చదివి స్కూల్ టాపర్ గా నిలిచాడని ఉపాధ్యాయులు మరియు పాఠశాల మేనేజ్మెంట్, తల్లిదండ్రులు ఆ విద్యార్థిని మెచ్చుకొని శుభాకాంక్షలు తెలిపి . మునముందు ఇంకా బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం అశ్మక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో ఉన్న పలువురు ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసారు. వారి తల్లిదండ్రులు వాళ్ళ సంతోషాన్ని పిసిడబ్ల్యూ న్యూస్ పేపర్ విలేకరి కు తెలియజేశారు.



## మునస్తాపానికి గురై వ్యక్తి మృతి...

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న సీరోలు ఎస్సై నగేష్**

**కురవి/సీరోలు,ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బీల్యా తండ లో దారి పంచాయితీ విషయం లో వాంకుడోత్ బాలు(తండ్రి) బద్రియా ని బాగా తిట్టడం, చేతులతో కొట్టడం, కాళ్లతో తన్నడంతో, అవమాన పరచగా మనస్థాపానికి గురై గడ్డి మందు తాగి వాంకుడోతు బాలు చనిపోగా వారి కొడుకు వాంకుడోత్ నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.ఫిర్యాదు చేసిన వాంకు డోత్ నరేష్ వారి పేర్లను వివరించగా కటారియా గోపీసింగ్, కటారియా కిరణ్ సింగ్,కటారియా రాజేష్,కటారియా వినోద్, బానోత్ మోహన్s/o భీమా,బానోత్ వెంకన్న,బానోత్ రాజేష్, బానోత్ మోహన్ s/o బావ్ సింగ్,బానోత్ కమిలి,బానోత్ శం కర్,సదరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.

## ఈజిఎస్ కూలీలకు మజ్జిగ పాకెట్ల పంపిణీ...





**తిమ్మాపూర్,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** రామక్రిష్ణకాలనీ లో ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీలకు రామక్రిష్ణకాలనీ బీజేపీ కార్యకర్తలు బుధవారం మజ్జిగ పాకెట్ల ను పంపిణీ చేసారు. గ్రామ శివారు లో ప్రాంతాల్లో రెండు చోట్ల జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీ డబ్బుల చెల్లింపుల విషయం లో వారితో మాట్లాడినట్లు బీజేపీ మండ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తెలిపారు. సకాలంలో కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబందిత ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు.సీనియర్ నాయకులు ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య, దుర్గుంటి శేఖర్ రెడ్డి,బోళ్ల శంకర్,సిద్ద శ్రీనివాస్,రేవెళ్లి అంజి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో వివేకానంద విద్యాలయం ప్రభంజనం




**గంగాధర, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలకేంద్రంలోని వివేకానంద విద్యాలయం విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత తో పాటుగా పలు విద్యార్థులు మంచి మార్కులు సాధించారు వెన్నెల 579/600 వర్షిణి 579/600 / దీపిక 570/600 జీవనాయకి 565/600 అక్షయ 565/600 మరియు 500 లకు పైగా 55 మంది సాధించారు ఈ ఫలితాలపై పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ ,ఉపాధ్యాయుల నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు.విద్యార్థుల తల్లిదం డ్రుల యొక్క సహకారం తమ పాఠశాల మీద ఇలాగే కొనసాగిస్తే రాబోయే రోజుల్లో మరిన్ని అబ్బుతమైన విజయాలు సాధించి విద్యార్థుల భవిష్యత్ కు పూల బాటలు వేస్తామని తెలిపారు.




## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా రవాణా విలేజ్ కమిటీ సభ్యుడు, అమరుడు కామ్రేడ్ పెండ్యాల శ్రీనివాస్‌కు విప్లవ జోహార్లు...



**రామగుండం,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దంపేట గ్రామంలో విప్లవ పార్టీ ప్రజా పంథా పోరాటాలకు చిన్నతనంలోనే ఆకర్షితులై ఉద్యమంలో ముందు వారసులో ఉన్నాడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ చివరి వరకు ప్రజా పంథా పార్టీ విలేజి కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశాడు నిన్న అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ పెండ్యాల శ్రీనివాస్ కు విప్ల జోహార్లు అర్పిస్తున్నాం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.అమరవీరుల ఆశ సాధన పోరాడుదాం. కామ్రేడ్‌జిపెండ్యాల శ్రీనివాస్ కు విప్లవ జోహార్లువారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. కామ్రేడ్ పెండ్యాల శ్రీనివాస్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఎర్ర పతాకాన్ని కప్పి రెండు నిమిషాల మౌనం పాటి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి జిల్లా నాయకులు తోకల రమేష్ పెండ్యాల రమేష్ గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం మార్త రాములు, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాద, తూళ్ల శంకర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదేశాలున్న ఆరు నెలలుగా నిర్లక్ష్యం ఎందుకో...?

**● ఫలితంగా కోటి నష్టం ● ఎల్బీ నగర్ జోన్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు**

**● తాడూరి గగన్ కుమార్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 30,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్ – డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ లో ఉన్నటువంటి జిహెచ్ఎంసి కి సంబంధించిన 10 కమర్షియల్ షెటర్స్ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు స్పందిస్తూ పిర్యాదులో పేర్కొన్న పది కమర్షియల్ షట్టర్స్ ను కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు స్వాధీన పరుచుకుంటూ ఎస్టేట్ అధికారులకు తెలియజేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కాప్రా ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఆరు నెలలు గడిచిన స్పందించకపోవడంతో ఈరోజు ఎల్బీ నగర్ జోన్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. గత 12 ఏళ్లుగా ఈ 10 కమర్షియల్ షెటర్స్ లపై వస్తున్న రెవెన్యూ సుమారు కోటి రూపాయల ఆదాయం జిహెచ్ఎంసి కోల్పోయిందని గుర్తు చేస్తూ వెంటనే పై తెలిపిన పది కమర్షియల్ షట్టర్స్ స్వాధీనపరుచుకోనీ జిహెచ్ఎంసి కి చెందిన ఆదాయాన్ని కాపాడవలసిందిగా కోరడం జరిగిందని సమాచార హక్కు సాధన సమితిక న్వీనర్,తాడూరి గగన్ కుమార్ తెలిపారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

**● బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో**

**● గంట రవి కుమార్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు, మాజీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ ,వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా ,గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్ , మల్లాడి తిరుపతి రెడ్డి,పాల్గొనడం జరిగింది. అనంతరం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూంలు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు ఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు అంతే కాకా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ( జెఎచ్ఎస్) పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి.అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో జె ఎచ్ఎస్ పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## ఎమ్మెల్యే ఆన్ వీల్స్‌కు సీఎం మెచ్చుకోలు...



**హైదరాబాద్,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వినూత్నంగా చేపడుతున్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మెచ్చుకోలు లభించాయి. మే డే సందర్భంగా గురువారం శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని స్వహస్తాలతో ప్రారంభించాలని ఆహ్వానించేందుకు మంగళవారం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లినప్పుడు రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. సమస్యల సత్వర పరిష్కారం కోసం వాహనంలో అధికారుల బృందంతో ప్రజల చెంతకే వెళ్లాలనే ఆలోచన బాగుందంటూ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మెచ్చుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎవరు ఎలాంటి రూపాల్లో కార్యక్రమాలు చేపట్టినా తాను సంతోషిస్తానని, అలాంటి వాటిని ప్రోత్సహించడమే కాకుండా సంపూర్ణ సహాయ, సహకారాలు అందజేస్తానన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని, వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా పూర్తిస్తాయిలో తమవంతు సహకారం అందించాలని, ఎలాంటి సాకులు చూపించకుండా సమయం కేటాయించాలని, అవసరమైతే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని సీఎం చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం కూడా ఉన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**● పేదల కాలనీలో కనీస సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి ● ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతికి వినతి**



**నర్సంపేట, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలను నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎంసిపి ఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవని అందులో ముఖ్యంగా పేదల నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతి బస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పేదల కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారని ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్ బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**- ప్రిన్సిపాల్ పి.సునీత**









**ఖానాపూర్, ఏప్రిల్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** బుధరావుపేట ఎస్.ఎస్.సి ఫలితాలలో బుధరావుపేట మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాన్ని నమోదు చేశారు. ఈ సంవత్సరం స్కూల్ విద్యార్థులు 92% ఉత్తీర్ణత సాధించడమే కాకుండా ముగ్గురు విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించి గొప్ప విజయాన్ని నమోదు చేశారు.ఏ.సిద్దు 509/600 జి.మనోజ్ 508/600 బి.స్పందన 501/600 పాఠశాలకు ఇటీవలే ట్రాన్స్ఫర్స్ పై వచ్చిన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం,స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగడం వంటివి ఈ అద్భుత ఫలితాలకు దారితీశాయని పాఠశాల ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. విద్యార్థులను అభినందించారు అలాగే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

# నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**• కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడే ప్రభుత్వం • ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట • రూ.1కోటి 19లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**హనుమకొండ, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):**నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండలం మండలం పల్లగుట్ట గ్రామంలో రూ. 1కోటి 19లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లగుట్ట గ్రామానికి ఎంత చేసిన తక్కువేనని, నాకు ఎల్లప్పుడూ అండగా పల్లగుట్ట ప్రజలు నిలుస్తారని తెలిపారు. పల్లగుట్ట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. బుధవారం రూ. 1కోటి 19 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించుకున్నామని, అతి త్వరలో మరో కోటి రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పల్లగుట్ట గ్రామానికి 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చానని త్వరలోనే మరో 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. పల్లగుట్ట గ్రామం చాలా పెద్ద గ్రామం అని అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు కూడా పెద్దగానే ఉంటుందని అన్నారు. అందుకు పల్లగుట్ట గ్రామ ప్రజల సహకారం కావాలని తెలిపారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎం అభివృద్ధి చేశాడో మీ అందరికీ తెలుసని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800 కోట్ల నిధులు తీసుకువచ్చానని, రానున్న రోజులలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుందని, తాను ఏనాడూ అవినీతికి పాల్పడలేదని, పనులు, పదవులు, పథకాలు అమ్ముకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. 2లక్షల లోపు పంట రుణాలు ఉన్న 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను ఒక్క ఏడాదిలోనే మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపార. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్నాలకు రూ. 500 బోనస్ అందుస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలోని 3కోట్ల 10లక్షల మంది రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలకు వడ్డీ మాఫీ వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగ సందర్భంగా ఆ తల్లీ దీవెనలు పల్లగుట్ట ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి...

**• అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయండి. • ఖేలో ఇండియా కింద శాతవాహన వర్శిటీలో మల్టీపర్పస్ హాల్ మంజూరు చేయండి. • కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్. • సానుకూలంగా స్పందించిన మన్సూక్ మాండవీయ. • ప్రధానమంత్రి ఆమోదం అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ. • సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ హాలు ఏర్పాటుపైనా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి**





**న్యూఢిల్లీ,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్శిటీలో "ఖేలో ఇండియా" కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజప్తి చేశారు. న్యూఢిల్లీలో కొద్దిసేపటి క్రితం మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు. "ఖేలో ఇండియా" పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(%ూౠ×%) అధికారులు ఇటీవల శాతవాహన వర్శిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్శిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**• ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి**

**• కొత్తగూడెంలో ధర్నా నిర్వహించిన ప్రజాసంఘాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై జరుగుతున్న దాడులను, హత్యలను హత్యాచారాలను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్ష వహించగా లిసిపిఐ జిల్లా సమితి నాయకులు సలిగంటి శ్రీను,ప్రజా ఫ్రంట్ కో-కన్వీనర్ మెంతన సంజీవరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు,పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వరదబోయిన బాబు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి ప్రాంతాలపై ఆదివాసీలపై దాడులు బూటకపు ఎన్కౌంటర్లో కొనసాగిస్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లకోలాలం చేస్తుంది.ఆదివాసిల అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం నూతన అడవి సంరక్షణ నియమాలు తీసుకువచ్చి పిసా యాక్ట్,1/70, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు.ఆదివాసుల కోసం ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆదివాసీలను వారి తరఫున నిలబడ్డ నాయకులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. మావోయిస్టులు మేము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్లు పంపిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోగా ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలని విచ్చలవిడిగా కాల్చి చంపుతుందని ఆరేళ్ల పసి పిల్లల నుండి 60 ఏళ్ల ముసలి వరకు చంపేస్తున్నారని ఇది చాలా బూటకపు చర్యలని వారు అన్నారు.నిజంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనుకుంటే ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అయితే కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మావోయిస్టుల పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని వారు డిమాండ్స్ ని చర్చించాలని ఆదివాసులపై ఆదివాసి ప్రాంతాలపై దాడులు నిర్వహిస్తున్న కేంద్ర సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో పెట్టిన సైనిక క్యాంపులను రద్దు చేయాలని ఈ ధర్నాలో వారి పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు మల్లెల రామనాథం,గుగులోతు ధర్మ,పూనెం రంగయ్య,ఎట్టి ప్రశాంత్,రామటంకి అశోక్,చంద్రగిరి శ్రీను,డి.ప్రసాద్,కల్తి వెంకటేశ్వర్లు,సున్నం భూలక్ష్మి, వెంకటమ్మ,ప్రణయ్ కొండలరావు, ప్రభాకర్,రాజశేఖర్,గుగులోతు రామచంద్రు, పాల్గొన్నారు.

## 2024-25 విద్య సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థుల విజయకేతనం

**టేక్మాల్, ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** టేక్మాల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో భాగంగా పలు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలొ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. టేక్మాల్ మండల వ్యాప్తంగ పలు స్కూళ్లలో ఉత్తీర్ణత చూస్తే టేక్మాల్ మోడల్ స్కూల్లో ఎస్ వి శ్రీజ 600 మార్కుల గాను 577 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. రెండో స్థానంలో ఎలకుర్తి హై స్కూల్ కు చెందిన జాహ్నవి 566 మార్కులతో ధనురా హై స్కూల్ చెందిన ఎం వాసవి. వీరిద్దరూ. రెండో స్థానంలో నిలిచారు. మూడవ స్థానంలో కుసంగి హై స్కూల్ నుండి జి ప్రవళిక 547 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.బొడ్మాట్ పల్లి హైస్కూల్లో వీ సింధుజ. 534 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది. జడ్.పి.హెచ్.ఎస్ టేక్మాల్ పాఠశాల నుండి ఏం సందీప్. 535. మార్కులు తంపులూరు పాఠశాల నుండి జి ప్రవళిక. 547 మార్కులు. జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లుపేట స్కూల్ నుండి సిహెచ్ మహాలక్ష్మి. 539 మార్కులతో. కేజీబీవీ టేక్మాల్ పాఠశాల నుండి. ఆర్ రేణుక. 528 మార్కులు. సాధించారు. వీరందరూ విద్యార్థులు మండల వ్యాప్తంగా స్కూల్ టాపర్గా నిలిచారు. ఉత్తీర్ణులైన వారందరికీ ఉపాధ్యాయులు. వారి తల్లిదండ్రులు.విద్యార్థులు కు అభినందనలు తెలిపారు వచ్చే సంవత్సరానికి ఇంతకు రెట్టింతలు ఉత్తీర్ణశాతం పెరగాలని పలువురు ఆకాంక్షించారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి:ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** వనపర్తి జిల్లా పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య కూతురు వివాహం హైదరాబాద్ నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా చేశారు. అట్టి వివాహా నికి ముఖ్యఅతిథిగా రాష్ట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నికిత , పవనీష్ దేవగన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ , పెబ్బేర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, బుచ్చిలింగం, బంధుమిత్రులు పాల్గొన్నారు

## నగరంలో ఉత్పత్తి కేంద్రాన్ని ఆవిష్కరించిన ఆజాద్ ఇంజినీరింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ హైదరాబాద్ తునికిబొల్లారంలో సరికొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ సీఈఓ, ఛైర్మన్ రాకేష్ చొప్దార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జీఈ వెర్నోవా వారి స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ కోసం ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఓ సరికొత్త మైలురాయి అందుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీన్ లీడర్ రొడోల్ఫో టోరెస్, సోర్సింగ్ లీడర్ అంకుర్ చందక్, గ్లోబల్ కమోడిటీ లీడర్ మార్టిన్ షేఫర్, సప్లయర్ క్వాలిటీ లీడర్ అఖనా కబాకా, గ్లోబల్ ప్లానింగ్ లీన్ లీడర్ కార్లీ లోరెన్స్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్

**హైదరాబాద్,30(పీసీడబ్ల్యూ న్యూస్):**బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్(ఓజీఎస్) విద్యార్థులు 99 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ వైస్ చైర్ పర్సన్ మణికొండ ప్రార్థన తెలిపారు. జి.సిద్ధార్థ(10 జిపిఎ), 6 మంది విద్యార్థులు 90 శాతం, 25 మంది విద్యార్థులు 80 నుండి 90 శాతం మధ్య గ్రేడ్‌లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రభాకర్, హెడ్ మిస్ట్రెస్ ఫహ్మిదా అభినందించారు.

## మల్దకల్‌లో మద్దెల బండ గ్రామం ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలు

**మల్దకల్ :ఏప్రిల్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మార్చి 2025లో బిలి జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో బి మద్దెల బండ పాఠశాల ఉత్తమ ఫలితాన్ని సాధించింది.పాఠశాల నుండి పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవ్వగా అందులో 23 గురు ఉత్తీర్ణత చెంది 85% ఫలితాన్ని సాధించింది. . ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టులో, ఒకరు రెండు సబ్జెక్టులోలిఅనుత్తీర్ణతలి పొందారు.బి. అఖిల 514 మార్కులను సాధించి మల్దకల్ మండల టాపర్ గా నిలిచింది.జి. హరిత D/O గౌళ్ళ జగదీష్ 438 మార్కులు మద్దెలబండ పాఠశాల సెకండ్ టాపర్ గా నిలిచారు ఈ ఫలితా లను సాధించడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు, పాఠశాల అభివృద్ధి అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు,పదో తరగతిలో పాసైన విద్యార్థులకు అందరికీ కూడా హార్థిక శుభాకాంక్షలు తెలిపారు

# పేదింట్లో విరబూసిన విద్యా కుసుమం...

● తల్లి లేకున్నా ఇల్లు లేకున్నా గెలిచి నిలిచిన గ్రామీణ విద్యార్థిని చిన్నారి అఫ్సనా...



**కరీంనగర్ జిల్లా,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ హైదర్ మియా, కుమారుడు గులాం హుస్సేన్ పెద్ద కుమార్తె అప్సనా సోని, తన చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది. గత ఐదు సంవత్సరాల క్రితం తన తల్లి మరణించినదని కుంగి పోలేదు, తండ్రి దినసరి కూలి అయినప్పటికీ కూతుళ్ళ గురించి అతడికి పట్టింపు చేయలేదని బాధపడలేదు, ఎవరి సపోర్ట్ లేకున్నా, ఒక బంధువు సాయంతో తన చిన్నారి చెల్లిని వెంటబెట్టుకుని చదువు కోసం పెద్దపల్లి మైనార్టీ బాలికల గురుకులంలో చేరింది. తాను అనుకున్న ఆశయం నెరవేర్చే దశలో అన్ని బాధలను దిగమింగుకొని, ఆత్మ విశ్వాసం ముందు అన్ని బలాదూర్ అని నిరూపించింది. ఎస్సెస్సీ ఫలితాలలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని బాలికల మైనార్టీ గురుకులంలో చదివి 511/600 మార్కులు సాధించింది. వీరికి ఉండేందుకు ఇల్లు కూడా లేని దుస్థితి. నిరుపేద ఇంట్లో విద్యా కుసుమంగా, అయిన వాళ్లు ఆదరించకపోయిన పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకొని ఈచిన్నారి విజయతీరాలకు చేరింది. చిన్నారి అప్సనాను ప్రభుత్వం చేరదీసి ఉన్నత విద్య కోసం కార్పొరేట్ స్థాయి కళాశాలలో సీటు ఇప్పించే విధంగా చొరవ చూపాలని గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపివేసి శాంతి చర్చలు జరపాలి

● కర్రి గుట్టల నుండి కేంద్ర బలగాలను వెనక్కి పంపాలి ● రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు డిమాండు






**ఖమ్మం, ఏప్రిల్ 30 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** మంచికంటి భవన్లో బుధవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 'ఆపరేషన్ కగార్' ను వెంటనే ఆపేయాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని, అదేవిధంగా ఆపరేషన్ కర్రిగుట్టలు పేరుతో కొనసాగిస్తున్న కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు – మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలు జరపాలని కోరడం జరిగింది. శాంతీయుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలనీ, ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి శాంతియుత వాతావరణం నెలకొల్పి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి. రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలి. పారా మిలిటరీ బలగాలతో బల ప్రయోగంతో కాకుండా శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాం. ఈ రౌండ్ సమావేశంలో మే 2న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించాలని, అన్ని మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, కాకి భాస్కర్, కిషన్ నాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ నాయకులు సాయిబాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు, జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, పాషా, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, ఖమ్మం బారసోసియేషన్ ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వర్లు, ప్రముఖ విద్యావేత్త ఐవి రమణరావు, లక్ష్మయ్య, సమతా శ్రీధర్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి, విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, మోడం వెంకన్న, పిడిఎస్ జిల్లా కార్యదర్శి మస్తాన్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల మధు, ఎర్ర శ్రీను, బండారు రమేష్, లక్ష్మీనారాయణ, లక్ష్మక్క, తలారి శ్రీను, దాసరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాళ్ల సమస్యతో బాధపడుతున్న నిరుపేద మహిళలకు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**భూపాలపల్లి,ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పత్తి విజయ శ్రీనివాస్ వీరు కూలి పని చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్నారు వీరికి కనీసం ఉండడానికి ఇల్లు కూడా సరిగా లేని పరిస్థితి వీరిది, విజయ గారికి గత సంవత్సరం నుండి కిడ్నీల రాళ్ల సమస్యతో బాధపడుతుంది ఎన్ని ఆస్పత్రిలో చూపించిన కిడ్నీలో రాళ్లు పెద్దగా ఉన్నాయని త్వరగా ఆపరేషన్ చేయించుకోవాలని లేకపోతే కిడ్నీలు చెడిపోయే అవకాశం ఉందని ఆపరేషన్ కు చాలా డబ్బులు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో వారి దగ్గర ఆపరేషన్ చేయించుకునే స్తోమత లేకపోవడంతో అప్పుగా డబ్బుల కోసం తిరుగుతుండగా విషయం తెలుసుకున్న ఒకరు జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు పత్తి విజయ గారి ఇంటికి వెళ్లి బాధపడకండి అమ్మ నేను మీకు ఉచితంగా ఆపరేషన్ చేయిస్తానని భరోసా కల్పించి వారిని హన్మకొండ లోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి వారి సొంత ఖర్చులతో విజయ్ గారికి ఉచితంగా ఆపరేషన్ చేయించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు, అయిలి మారుతీ గారు చేసిన మంచి పనిని గుర్తించి ఆ ఊరి గ్రామ పెద్దలు అభినందించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ గారు, రేగొండ మండలం ఇంచార్జ్ ఆకుల ప్రతాప్, చిట్యాల మండల్ ఇన్చార్జ్ లౌడియ రాజు నాయక్, మరియు ఆ ఊరి గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# హైదరాబాద్‌లో యునైటెడ్ టీమ్ తరపున ఈ.ఎన్.సి మహ్మద్ అంజద్ హుస్సేన్‌కి శుభాకాంక్షలు...



**హైదరాబాద్ ఎర్రం మంజిల్,ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ అనే సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లో ఇరిగేషన్ శాఖ యొక్క ఇంజనీర్ ఇన్ చీఫ్ (అడ్మిన్) అయిన మహ్మద్ అంజద్ హుస్సేన్‌ను కలుసుకుని ఆయనకు ఈ.ఎన్.సి పదవికి పదోన్నతి లభించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ షేక్ నిసార్ అహ్మద్, హజ్ యాత్రకు వెళ్ళనున్న ఇరిగేషన్ శాఖ ఉద్యోగులకు త్వరితగతిన ఎన్.ఓ.సిలు జారీ చేయాలని కోరారు. అలాగే ఎంపికైన రాష్ట్ర హజ్ ఇన్‌స్పెక్టర్లను సమయానికి రిలీవ్ చేసి, ఆన్ డ్యూటీగా పరిగణించాలన్నారు.గమనించదగిన విషయం ఏమిటంటే, హజ్ యాత్రకు వెళ్ళే ప్రభుత్వ ఉద్యోగులు తమ శాఖ నుండి ఎన్.ఓ.సి తీసుకోవాలి. ఈ ఏడాది హజ్ యాత్ర గమ్యస్థానాల బృందాల రవాణా మొదలైనప్పటికీ ఇంకా చాలా శాఖలు తమ ఉద్యోగులకు ఎన్.ఓ.సిలు జారీ చేయలేదు.యునైటెడ్ టీమ్ అభ్యర్థనపై ఇంజనీర్ ఇన్ చీఫ్ మహ్మద్ అంజద్ హుస్సేన్ సానుకూల స్పందన తెలుపుతూ, శాఖకు చెందిన హజ్ యాత్రికులకు త్వరితగతిన ఎన్.ఓ.సిలు జారీ చేసి, ఎంపికైన హజ్ ఇన్‌స్పెక్టర్లను రిలీవ్ చేయాలని, వారిని ఆన్ డ్యూటీగా పరిగణించాలని ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మహ్మద్ అస్లమ్, సయ్యద్ అసద్, అయూబ్ ఖాన్, సయ్యద్ బషీరుద్దీన్, ఖ్వాజా నజీబ్ ద్దిన్, ఖ్వాజా మాజ్హర్ ద్దీన్, నూర్ మహమ్మద్, సయ్యద్ ఉస్మాన్,ముఈజ్,శేఖర్ తదితరులు హాజరయ్యారు. సంపాదకమహాశయులు సాదర విన్నపం, పై ఉన్న ప్రెస్ నోట్ ను రేపటి వార్త పత్రికలో ప్రచురించాలని కోరుకుంటున్నాము.

# పరకాల బస్టాండ్ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ...



**పరకాల, ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో అక్షయ తృతీయ పర్వదినం పురస్కరించుకొని, బుధవారం పరకాల అరుణ ఫర్టిలైజర్ పెస్టిసైడ్ , సీడ్స్ ,సంజయ్ మెడికల్స్ స్టోర్స్, గంగా వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఎండాకాలం వేసవి తాపం నుండి ప్రజలకు ప్రయాణికులకు దాహార్తిని తీర్చే సదుద్దేశంతో పరకాల బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పరకాల కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వేసవికాలం ప్రారంభం నుండి బస్టాండ్ ప్రాంగణంలో బస్టాండ్ ఆవరణలో అరుణ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ , సీడ్స్, సంజయ్ మెడికల్స్ స్టోర్స్ ,గంగా వాటర్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని నీటిని ఉచితంగా ప్రయాణికులకు ప్రజలకు అందిస్తూ సేవ చేస్తున్న నేపథ్యంలో.. బుధవారం అక్షయ తృతీయ పర్వదినం అనగా పవిత్ర గంగానది భూమినీ తాకిన పర్వదినంగాను, అన్నపూర్ణాదేవి తన అవతారాన్ని స్వీకరించిన రోజుగా, వ్యాస మహర్షి మహాభారతాన్ని వినాయకుని సహాయంతో వ్రాయడం మొదలు పెట్టిన పర్వదినంగా కొనియాడే రోజు పాండవులకు సూర్య భగవానుడు అక్షయపాత్ర ఇచ్చిన రోజు అని, ఇంతటి పవిత్రమైన రోజున ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ చలివేంద్రమును ఎండాకాలం పూర్తి వరకు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవిచంద్ర, ఆర్టీసీ సిబ్బంది ,ప్రయాణికులు పాల్గొన్నారు.

# అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

● బలవంతపు పరీక్షలు, ఫీజు వసూలు విరమించుకోవాలి

● విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలి ● బిఆర్ఎస్‌వి జిల్లా నాయకులు దంతం రాకేష్

**మేడ్చల్ మల్కాజ్గిరి,ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దంతం రాకేష్ మాట్లాడుతూ.. అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 250 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం బి ఆర్ ఎస్ వి నాయకులు వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపడుతామనడం అభినందనీయమని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కేంద్రమంత్రి వర్గం దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామాన్ని నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జన చైతన్య పోరాట ఫలితం భాగంగానే కేంద్ర ప్రభుత్వం కుల గణనపై నిర్ణయం తీసుకుందన్నారు.

# ఎల్.ఓ.సిలను అందించిన ఎమ్మెల్యే



**అలంపూర్:ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు నేడు అలంపూర్ నియోజకవర్గంలో అయిజ పట్టణానికి చెందిన విజయ్ రెడ్డి కి 3లక్షల రూపాయల ఎల్ఓసి, చెక్కును అందజేశాడు.వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన ఎం.కర్రెప్ప కు 5 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో గట్టు మండలం విజయ దుందుభి










**గద్వాలఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో నేడు విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో గట్టు మండలంలోని ఇందువాసి, తప్పెట్ల మొరుసు, చాగదోణ, బోయలగూడెం, కేజీబీవీ మరియు సోషల్ వెల్ఫేర్ 100% ఉత్తీర్ణత సాధించగా.జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల గట్టు 97%, మాచర్ల 97%,ఆరగిద్ద 96%, గొర్లఖాన్ దొడ్డి 88%,ఆలూరు 74% ఉత్తీర్ణత సాధించాయి మండల టాపర్స్, అక్షయ –576 సోషల్ వెల్ఫేర్ గట్టు,జి.మేఘన– 572% శృతి – 570 ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలను కైవసం చేసుకోవడం జరిగింది. గట్టు మండలం అక్షరాస్యతలో ఆకాశమే హద్దుగా ఎదుగుతూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

# క్షతగాత్రులను సొంత వాహనంలో హాస్పటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి:ఏప్రిల్30(పీసీడబ్ల్యూ న్యూస్):** వనపర్తి మండలం క్రిష్ణగిరి కి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి కావడం తో చిన్నారెడ్డి పలు వివాహ కార్యక్రమాలకు హాజరై వనపర్తి తిరిగి వస్తుండగా గాయపడిన క్షతగాత్రులను చూసి చలించిపోయి చిన్నారెడ్డి తన సొంత వాహనం లో క్షతగాత్రులను హాస్పటల్ కు తీసుకెళ్లి అడ్మిట్ చేయించి డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.లిక్రిష్ణగిరి గ్రామస్తులు, రహదారిపై వెళ్తున్న వాహనదారులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మానవత్వం చాటుకోవడంతో వారందరూ అభినందించారు

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు శ్రీధర్ బాబు శంకుస్థాపన



**మహాదేవపూర్ :ఏప్రిల్ 30(పి.సి.డబ్ల్యూ న్యూస్):** బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం ప్రతి కుటుంబానికి ఇల్లు మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి ఆపద్భాంధవుడిల ఆదుకున్నాడు



**మహాదేవపూర్ : ఏప్రిల్ 30(పి.సి.డబ్ల్యూ న్యూస్):**మండలం నుండి కాటారంకి ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో బొమ్మ పూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గాయాలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో తీసుకు వెళ్లడం జరిగింది వారికి దగ్గర ఉండి మెరుగైన చికిత్స చేయాలని పోలీసులకు ఆదేశించారు అవసరమైతే వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన శ్రీధర్ బాబు ఈ సంఘటన లో కాంగ్రెస్ నాయకులు తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన గట్ల దేవేందర్ రెడ్డి



**మహా ముత్తారం : ఏప్రిల్ 30(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన, మూడెత్తుల పూజిత రాజకుమార్ మేడ జ్ఞానేశ్వరి కుమార్, గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్ల దేవేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో నాయకులు పింగళి మల్లారెడ్డి, కంకణాల చంద్రమౌళి, మహిళా నాయకురాలు చింతకింది లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు నీలాల రాజు, చీర్ల మధుకర్, నీలాల నవీన్, నీలాల ప్రశాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలి: సేఫ్టీ జిఎం

**గోదావరిఖని:30(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రామగుండం రీజియన్1, జిడికే ఓ.సి5 లో జరుగుచున్న బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, పని ప్రదేశాలను బుధవారం కార్పొరేట్ సేఫ్టీ జిఎం శ్రీనివాస్ తనిఖీ చేశారు. బ్లాస్టింగ్ సమయంలో తీసుకొంటున్న జాగ్రతల ను పరిశీలించి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని తగు సూచనలు చేశారు. యస్.ఓటు జిఎం గోపాల్ సింగ్, సాయి ప్రసాద్, పివో చంద్ర శేఖర్, ఏరియా కాలరీ మేనేజర్ రమేష్, శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బీసీ నేత జాజుల శ్రీనన్న పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం

**● జనగణనలో కులగణనకు గ్రీన్ సిగ్నల్**

**● ప్రధాని మోడీకి ధన్యవాదాలు**

**● బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**హనుమకొండ, ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జనగణనలో కులగణన చేపట్టి..బీసీల లెక్కలను బయటకు తీసి..జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో గత నాలుగు దశాబ్దాలుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాజుల శ్రీనన్న చేస్తున్న పోరాట ఫలితం నేడు ఫలించబోనుంది. జాజుల శీనన్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి జనగణనలో కులగణన చేపట్టేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.., ప్రధాని నరేంద్ర మోడీకి, తెలంగాణలో కులగణన చేపట్టి, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన బీసీల పోరుగర్జనకు మద్దతిచ్చి, పోరుగర్జనకు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సమాజం తరపున బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ జనగణనలో కులగణనను చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. సామాజిక న్యాయం, సమతా స్థాపన దిశగా ఇదొక గొప్ప ముందడుగన్నారు. 1931 తర్వాత దేశ చరిత్రలో



కులగణనపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయడం ఇదే తొలిసారన్నారు. దేశంలోని అనేక వర్గాలకు ఈ నిర్ణయం న్యాయాన్ని చేకూర్చునుందన్నారు. సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే మార్గాన్ని కల్పిస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సుమారు 55% శాతం జనాభా ఓబీసీలుగా ఉన్నారన్న అంచనాలున్న, వారి స్థితిగతులపై అధికారిక గణాంకాలు లేనందున, పేదలు, వంచిత వర్గాల డేటా లేకపోవడంతో విధానాలు, లక్ష్యాన్ని మిస్ అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కులగణనతో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావచ్చన్నారు. ఈ నిర్ణయం ద్వారానే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దాకా చేరే అవకాశం ఉందన్నారు. నిస్సందేహంగా ఇది సామాజిక, సమతా సాధనలో మైలురాయిలాంటిదన్నారు. దీనివల్ల వృద్ధి, ప్రగతిలో భాగస్వామ్యం కల్పించే మార్గాలు విస్తృతంగా మారనున్నాయన్నారు. కులగణన కోసం వేచి చూసిన దశాబ్దాల నిరీక్షణకు కేంద్రం తెరదించిందన్నారు. తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% శాతం పరిమితిని ఎత్తివేసి..తెలంగాణలో 42% శాతం, బీహార్ లో 65% శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, బీసీ కులాల జనాభాను లెక్కించి, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదే లేదని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**● పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ● ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ● ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం**

**హనుమకొండ, ఏప్రిల్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):**పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలోనే సాకారం అవుతోందని అన్నారు. జనవరి 26న ధర్మసాగర్ మండలంలో క్యాతంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించుకున్నామని తెలిపారు. క్యాతంపల్లి పై ప్రత్యేక ప్రేమతో పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా ఒక్క క్యాతంపల్లి గ్రామంలోనే 130ఇందిరమ్మ ఇళ్లతో పాటు




అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. 600అడుగులు మించకుండా ఇంటి నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. గత 15ఏళ్ళుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, గత ఎమ్మెల్యే ఏనాడూ ఏ గ్రామానికి ఎం కావాలి, ప్రజలకు ఎం కావాలి అన్న విషయం పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికన తర్వాత ఈ విషయాన్నీ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఏడాదిలోనే రూ. 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్పటికి





సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నట్లు వెల్లడించారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ. 500బోనస్, 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రూ. 500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, డిఈ, తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానం మహబూబాబాద్

**● జిల్లాలో (162) పాఠశాలలలో 100% ఉత్తీర్ణత ● పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు ● పాఠశాలలు,వసతి గృహాలు అన్ని విద్య సంస్థలకు జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ● జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆంద్రూ రవీందర్ రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 30(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 201 లో 162 పాఠశాలలు 100% రిజల్ట్ సాధించినవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 582,580,579,574,563 మార్కులు సాధించినారు.మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావడానికి గల కారణాలు నవంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించడం, విద్యార్థులకు స్పెషల్ టెస్టులు, వీక్లీ టెస్టులు గ్రాండ్ టెస్టులు, ప్రీఫైనల్స్ నిర్వహించి, అట్టి పరీక్ష పేపర్లను వెంటవెంటనే వాల్యుయేషన్ చేసి వాటిలో విద్యార్థులు చేస్తున్న తప్పులని సరిచేసి విద్యార్థులు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి సబ్జెక్టు టీచర్లు ,హెడ్మాస్టర్లు నిరంతర పరిశ్రమ పర్యవేక్షణ చేశారు, అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల ముందు వరకు స్కూల్ కి హాజరయ్యేలా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని ప్రోత్సహించి రేపు ఎగ్జామ్ అనే వరకు కూడా జిల్లాలోని ఏ విద్యార్థి కూడా పాఠశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగినది. అదేవిధంగా ఏ విద్యార్థి అయినా ఏ కారణం చేత అయినా పాఠశాలకి రానియెడల అట్టి ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులను సంప్రదించి వారు



పాఠశాలకు వచ్చేలా తగిన చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు కేవలం పుస్తకాలు మాత్రమే కాకుండా వారికి అదనపు సమాచారము నిమిత్తము స్టడీ మెటీరియల్స్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్ అందింపచేసే కార్యాచరణ నవంబర్ నెలలోనే నిర్వహించడం జరిగింది. దానివలన విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలే కాకుండా అదనపు సమాచారం నిమిత్తం స్టడీ మెటీరియల్ ఉపయోగపడింది. ఇంకా సబ్జెక్టు ఫోరమ్స్ తో సమావేశాలు నిర్వహించి ప్రతి సబ్జెక్టులో మెలకువలు,విద్యార్థులు సులభంగా పరీక్షలో విజయం సాధించే పద్ధతులు అందరు పాఠశాలల్లో ఉపయోగించేలా తగిన కార్యాచరణ చేపట్టబడినది. అంతేకాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులు ప్రతి పరీక్ష తర్వాత సమీక్ష నిర్వహించి విద్యార్థుల పురోగతిని పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు కావలసిన సహాయాన్ని అందజేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశము, వాటిలో విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించిన రివ్యూ కూడా కలెక్టర్ పర్యవేక్షణ లో చేపట్టడం ఈ విజయానికి దోహద పడింది.జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ వసతిగృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వారు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఇట్టి ఫలితాలు సాధ్యమైనవి.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ల నిరంతర సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డిఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు.ఫలితాలు వెలబడిన అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారులు, డిఈఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఏడి రాజేశ్వరరావు, ఏసీజీఈ శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచంద్రర్ , అజాద్ చంద్ర శేఖర్, విజయ కుమారీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరియంట్ సిమెంట్ కార్మికుల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు

**● ప్రస్తుత యూనియన్ ఓరియంట్ యజమానికి తొత్తులుగా మారిన వైనం?**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** మంచిర్యాల జిల్లా,కాసీపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కార్మికుల ఎన్నికల కొరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు. ఓరియంట్ సిమెంటు కు సంబంధించి నపర్మినెంట్ కార్మికుల ఎన్నిక విషయమై ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ E-2831 వారు ఎన్నికల నిర్వహణ కోసం గతంలో కమిషనర్ ఆఫ్ లేబర్ హైదరాబాద్ తెలంగాణ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆదిలాబాద్ వారికి ఎన్నికల విషయమై పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా వారు కాలయాపన చేస్తూ యాజమాన్యానికి మరియు ప్రస్తుత రన్నింగ్ యూనియన్ సహకరించే విధంగా అధికారులు సహకరిస్తూ ఎన్నికల నిర్వహణ చేయలేదు. అదేవిధంగా ప్రస్తుత రన్నింగ్ యూనియన్ యాజమాన్యానికి తొత్తుగా ఉంటూ కార్మికుల సమస్యలపై ఏ ఒక్కరోజు చర్చించలేదు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించిన వారు పట్టించుకోకపోవడంతో ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్, లోకల్ యూనియన్ %జు% 2831 అధ్యక్షులు ఎస్. రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ వ్యవసాయ కార్పొరేషన్ మెంబర్ వారు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. దానికి



హైకోర్టు వీలైనంత తొందరలో ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ఎన్నిక నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. బుధవారం డిసిఎల్ ఆదిలాబాద్ ఆ ఉత్తర్వులను ఇస్తూ తక్షణమే ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆర్డర్ ఇంప్లిమెంట్ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏదైతే గతంలో ఎన్నికలకు సంబంధించి 28 మీటింగులు కార్మిక శాఖ పెట్టడం జరిగింది అప్పుడు ఇప్పుడు ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ కార్మికుల ఎన్నికల విషయమై ఏ ఒక్క యూనియన్ కూడా కార్మిక శాఖ అధికారులకు ఒక్క వినతిపత్రం కూడా ఇవ్వకపోవడం శోచనీయం అని కార్మికులు ఆలోచించాలని ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ కోరుతున్నది. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు కార్మికులకు మెరుగైన బోనస్, గ్రేడ్స్, మెడికల్ అదేవిధంగా పలు సమస్యల మీద యాజమాన్యంతోటి చర్చించి కార్మికులకు న్యాయం చేసిన ఘనత మాది అని తెలియజేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా ఓరియంట్ సిమెంట్ కార్మికులు ఆలోచించాలని మీడియా ద్వారా కార్మికులను కోరుతున్నాము. ఏదైతే కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాలపై అవగాహన ఉన్నటువంటి ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్, లోకల్ యూనియన్ అధ్యక్షులు ఎస్ రాములు నాయక్ రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించి ఏదైతే కొత్త యాజమాన్యం వచ్చిందో వారి తోటి చర్చించడానికి చట్టాల పైన అవగాహన ఉన్నవారు ఎస్.రాములు నాయక్ ని గెలిపించాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తత్ర భీమ్రావు, ఎనగందుల శ్రీనివాస్, సార రాజయ్య, రొడ్డ శేఖర్ ,సిహెచ్ తిరుపతిరెడ్డి ,మడవి గంగారం, గుండ రాజమౌళి,రొడ్డ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో మినీ ట్యాంక్ బండుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**● హైదరాబాద్ తరహాలో తొర్రూరు చెరువు కట్టపై అన్ని ఏర్పాట్లు చేస్తాం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**









**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని ఏ మండలాల లో కూడా అభివృద్ధి పనులు కనిపించలేదని 10 సంవత్సరాలలో గత నాయకులు ఏం చేశారని వారి పనితీరుపై ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గం లో ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఏ విధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిన వాటన్నిటిని పూర్తి చేసి చూపిస్తామని చెప్పటం కాదు ముఖ్యం చేసి చూపించటం ఆవశ్యకం అని అన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా నిర్మిస్తామని ప్రకటించిన ఆ మాటకు కట్టుబడి బుధవారం మినీ ట్యాంక్ బండ్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ గత పది సంవత్సరాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని మాజీ మంత్రిప్రకటించి కూడా ఏమి చేయలేక మిన్న కుండిపోయారని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం ఐదున్నర కోట్లు మంజూరు చేసి కూడా చెరువు ప్రారంభంలో వంతెన నిర్మాణం కోసం కొన్ని పిల్లర్లను ఏర్పాటు చేసి మధ్యలో వదిలేసిన గుత్తేదారు అని అన్నారు. తొర్రూర్ లో గల పెద్ద చెరువు కట్టపై ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తూ హైదరాబాద్ కన్నా మిన్నగా ఉండే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఈ నియోజకవర్గంలో పేరు నిలబెట్టుకుంటామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ కు 8 కోట్ల నిధులను మంజూరు చేయడం అవి చివరి దశలో నిర్మాణం పనులకు ఏమైనా నిధులు తక్కువ పడితే వాటిని కూడా సరి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ నియోజకవర్గంలో మేము చేసే అభివృద్ధిపనులకు అడ్డుపడే విధంగా మాజీ మంత్రి చూస్తున్నారని ఎంతమంది అడ్డు తగిలినప్పటికీ కూడా నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తామని అన్నారు. తొర్రూరు చెరువు కట్టపై శంకుస్థాపన చేసే కార్యక్రమం సమయంలో వర్షం పడుతున్నప్పటికీ కూడా వర్షాన్ని లెక్కచేయకుండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో తొర్రూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామచంద్రయ్య తో పాటు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ప్రముఖ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి అంబర్ కిషోర్ ఝా

**రామగుండం,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి. కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం. నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్,



అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు



**మహబూబాబాద్ ,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో అధికారికంగా నిర్వహించిన మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించిన,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ స్థానిక (సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, డిహెచ్ఓ మరియాన్న, మత్స్యశాఖ జిల్లా అధికారి వీరన్న, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్ వేముల, డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ రావులహరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కీ అశోక్**



**నెక్కొండ ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి యాదగిరి తండ్రి బొడ్డుపల్లి లచ్చయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ , నెక్కొండ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఆవుల శ్రీను, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్దకోర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భీమన్న మరియు పెద్దకోర్పోల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో రెండు సిసి రోడ్లను ప్రారంభించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాగం, బాపు ,అంబెడ్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రజలకు వారి విలువలను తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో శ్రమ దోపిడీ



**యాదాద్రి,ఏప్రిల్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామ పరిధిలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కంపెనీ యాజమాన్యం. కంపెనీ మొత్తంలో 300 మంది కార్మికులు పనిచేస్తుంటారు .అందులో 250 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. వారి జీతం రోజు వారిగా 350 నుండి 500 వరకు చెల్లిస్తున్నారు . అంత్యంత ప్రమాదకరమైన ఈ కంపెనీలో చిన్న మొత్తంలో జీతాలు ఇస్తూ కార్మికుల రక్తం తాగుతున్నారు. మేనేజర్లు ప్రమోషన్ లకు కక్కుర్తి పడి పని భారం పెంచి కార్మికులను ఒత్తిడులకు గురి చెస్తున్నారు. దీని పర్యవసానంగా భద్రత పరమైన ప్రమాణాలు పాటించకుండా కార్మికుల చావుకు కారణం అవుతున్నారు. మంగళవారం రోజున జరిగిన పేలుడు సంఘటనలో అదే బ్లాక్ లో రెండు టన్నుల ఎక్స్ ప్లోజీవ్ ఉంది అది ప్రమాదానికి గురైతే చుట్టూ ఉన్న ప్రాంతాలు నామరూపాలు లేకుండా మారేవి. ఎటు చూసినా నిర్లక్ష్యం కార్మికుల నిలువు దోపిడి ,కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. చనిపోయిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా భద్రత చర్యలు చేపట్టాలి. అలా జరగని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదు అని సామాజిక కార్యకర్త మహ్మద్ అహ్మద్ తెలియ జేస్తున్నాము అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.